# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

బుధవారం | 3 జనవరి 2024 | పేజీలు 8


# ఇంటింటా, ఊరూరా సమస్యలే...

**- ఈ పాలన మాకొద్దు... టీడీపీనే ముద్దు - ఒక్క అవకాశం ఇస్తే అన్నివేళలా అండగా ఉంటా**

**- జనసేనతో కలిసి అధికారం చేపట్టబోతున్నాం - చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటా, ఊరూరా సమస్యలు తిష్ట వేశాయని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఇన్చార్జి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన అవిలాల పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. ఈ వైసీపీ అరాచక పాలనలో ఇంటి ఇంటిలో సమస్యలు తిష్ట వేశాయని పులివర్తి నాని అన్నారు. ఎక్కడా పర్యటిస్తున్న సమస్యలు వెల్లువెత్తుతున్నాయని పేర్కొన్నారు. నాలుగున్నర ఏళ్లలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. ఒక్క అవకాశం ఇస్తే పేదల కష్టాలను తీరుస్తానని, 24 గంటలు అందుబాటులో ఉంటానని

మిగతా 2 లో



## పండుగ వాతావరణంలో

# పింఛన్‌ల పంపిణీ

**- రాష్ట్ర ప్రజలకు అన్నగా, మేనమామగా, కొడుకుగా, మనవడిగా సేవలందిస్తున్న ముఖ్యమంత్రి - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి:**

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలకు అన్నగా, మేనమామగా, కొడుకుగా, మనవడిగా ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి సేవలందిస్తున్నారని డిప్యూటీ సిఎం, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.నారాయణ స్వామి అన్నారు. మంగళవారం కార్వేటినగరం మండల ఎంపీడీఓ కార్యాలయ ఆవరణము లో ఏర్పాటు చేసిన వైయస్సార్ పింఛన్ల కానుక లో భాగంగా పింఛన్ ల పంపిణీ కార్యక్రమాన్ని డిప్యూటీ సిఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఏ పిడి తులసి, సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి వాగ్ధానంను నెరవేరుస్తూ ఒక అన్నగా, మేనమామగా, కొడుకుగా, మనవడిగా ప్రజలకు సేవలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రూ.2,750 సామాజిక పింఛన్ ను రూ.3,000లు పెంచి అందిస్తున్నదన్నారు. పింఛన్ ల పంపిణీ కార్యక్రమం జనవరి 02 నుండి ఒక వారం రోజులు పండుగ వాతావరణం లో నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులకు, వృద్ధులకు, మహిళలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆసుపత్రులు అభివృద్ధి చేశారని, ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచారని, వై.యస్.ఆర్ ఆసరా, వై.యస్.ఆర్ చేయూత, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, జగనన్న విద్యాకానుక ఇస్తున్నారని తెలిపారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో రోడ్లు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అట్టడుగు వర్గాల వారికి రాజకీయంగా స్థానాలను కల్పించారన్నారు. పేదరికంగా అర్హతగా నిర్ణయించి అగ్రవర్ణాల పేదలకు కూడా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కార్వేటినగరంలో 50 పడకల ఆసుపత్రిని

మిగతా 2 లో

# అంబేద్కర్ భవన నిర్మాణం పట్టదా...!

**నాటి పాలకులు పునాదులేశారునేటి పాలకులు మరిచారు**

**భవన నిర్మాణం ఉసేత్తకపోవడంపైదళితులు ఆగ్రహం**

**భవన నిర్మాణానికై దళిత నేతల నిరాహార దీక్ష**



**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై దళిత నాయకులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి సామూహిక నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత తెదేపా పాలనలో అంబేద్కర్ భవనానికి స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 28 సెంట్లు స్థలాన్ని గత

మిగతా 2 లో

## 6.47 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం

## సంతృప్తికరంగా

# దర్శించుకున్న భక్తులు

**తిరుమల, మేజర్‌న్యూస్:**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని 2023 డిసెంబరు 23 నుండి 2024 జనవరి 1వ తేదీ వరకు 10 రోజుల పాటు 6.47 లక్షల మంది భక్తులకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం కల్పించామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి నిర్దేశించిన సమయంలోనే సంతృప్తికరంగా స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం కల్పించామన్నారు. దర్శించుకున్న భక్తులతోపాటు అన్నప్రసాదాలు స్వీకరించిన భక్తుల సంఖ్య గతం కంటే పెరిగిందని చెప్పారు. భక్తులు క్యూలైన్లలో చలికి ఇబ్బందులు పడుతూ ఎక్కువ సమయం వేచి ఉండడాన్ని నివారించేందుకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేశామన్నారు. 10 రోజులకు కలిపి విఐపి బ్రేక్ దర్శనానికి సంబంధించి మొత్తం 19,255 టికెట్లు జారీ చేశామని, 18,578 మంది హాజరుకాగా, 677 మంది(3.3 శాతం) గైర్హాజరయ్యారని తెలిపారు. దాతలకు బ్రేక్ దర్శనానికి సంబంధించి ఆన్‌లైన్‌లో మొత్తం 6,858 టికెట్లు బుక్ చేసుకున్నారని, 6,388 మంది హాజరుకాగా, 470 మంది(7 శాతం) గైర్హాజరయ్యారని వివరించారు. శ్రీవాణి దాతలకు మొత్తం 20 వేల ఎస్ఇడి టికెట్లు జారీ చేశామని, 19,083 మంది హాజరుకాగా, 917 మంది(4.5 శాతం) గైర్హాజరయ్యారని తెలియజేశారు. 300/- ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించి మొత్తం 2.25 లక్షల టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నారని, 1,97,524 మంది హాజరుకాగా, 27,476 మంది(12.2 శాతం) గైర్హాజరయ్యారని

మిగతా 2 లో



# ఏపీలో ఆదర్శ పాలన

**సీఎం జగన్ హయాంలో.. పేదలకు సంపూర్తిగా సంక్షేమ పథకాలు**

**తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**చంద్రగిరి, తిరుపతి రూరల్, ఆర్సీపురం మండలాల్లో.. పండుగలా పింఛన్ల పంపిణీ**

**రూ.3 వేలతో అవ్వాతాతల కళ్లల్లో వెల్లివిరిసిన ఆనందం**

**కొత్త లబ్ధిదారులకు పెన్షన్ పత్రాల అందజేత**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** దేశంలోనే ఆదర్శ పాలన ఆంధ్రప్రదేశ్‌లో సాగుతోందని.. సీఎం జగన్ హయాంలో పేదలకు సంపూర్తిగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్ కు మాత్రమే

మిగతా 2 లో

# రేణిగుంటలో రసబసగా జరిగిన గ్రామసభ

**- తాగునీటి సమస్య తీర్చలేదని ప్రశ్నించిన సిపిఎం - గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు నీళ్లు నమిలిన అధికారులు**

**రేణిగుంట, మేజర్ న్యూస్:**

గ్రామపంచాయతీలు నూటికి నూరుశాతం అభివృద్ధిని సాధించేందుకు అందరి భాగస్వామ్యం అయ్యి గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఏడాది నాలుగుసార్లు నిర్వహించే గ్రామ సభ ఈ ఏడాది తొలి గ్రామసభ రేణిగుంట గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. మంగళవారం రేణిగుంట పట్టంలో గ్రామపంచాయతీ సర్పంచ్ నగేష్ అధ్యక్షతన గ్రామ సభ ఏర్పాటు చేశారు. ప్రారంభమైన మొదటి ౦ండి రసబసగా సాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నాయకులు

మిగతా 2 లో



# ఏపీలో ఆదర్శ పాలన

దక్కుతుందన్నారు. 2024 ఎన్నికల్లో సీఎం జగన్ ను ప్రజలు తప్పక ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తొలి విజయాన్ని చంద్రగిరి నియోజకవర్గం నుంచి కానుకగా అందజేస్తామని పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో పెరిగిన రూ.3 వేల పింఛన్ల పంపిణీ మంగళవారం పండుగలా మొదలైంది. తిరుపతి రూరల్ మండల పరిధిలోని తిరుచానూరులో, ఆర్సీ పురం ఎంపిడిఓ కార్యాలయ అవరణలో, చంద్రగిరి బాయ్స్ హైస్కూల్ అవరణలో పింఛన్ల పంపిణీ ఉత్సవాలు వేడుకగా నిర్వహించారు. పెన్షన్ లబ్ధిదారులతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మమేకమయ్యారు. కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. తాజాగా పెంచిన పింఛను డబ్బులు అందుకున్న అవ్వా తాతల కళ్లలో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయలేదు.. 2019 వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పాటు నుంచే సంక్షేమ పథకాలు, పింఛన్ అమలు వర్తింప చేశారని తెలిపారు. ఇప్పటి వరకూ ప్రతినెలా ఇచ్చే రూ.2,750 పెన్షన్ మొత్తాన్ని ఈ నెల 1వ తేదీ నుంచి రూ.3 వేలకు పెంపు చేస్తూ.. సీఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. పింఛన్ల పంపిణీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్నా పింఛన్ల మంజూరుకు అప్పటి జన్మభూమి కమిటీ సభ్యులు ప్రసన్నం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేస్తున్నట్లు తెలియజేశారు. సీఎం స్ఫూర్తితో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని తెలియజేశారు. విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు భరోసా కల్పించారని తెలిపారు. ప్రజలను కుటుంబ సభ్యుల్లా భావించి కానుకలు అందించి సంతోషిస్తారని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్, వైఎస్సార్ సమావేశ మందిరం, యోగా ధ్యాన మందిరం, వందల సంఖ్యలో సీసీ రోడ్లు వంటి తదితర అభివృద్ధి పనులతో పల్లెలు ప్రగతి పథంలో నిలిచేలా చర్యలు చేపట్టారని వెల్లడించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆదరించి ఆశీర్వదించాలని విన్నవించారు. తిరుపతి రూరల్ మండలంలో 37 గ్రామ సచివాలయాల పరిధిలో 15,924 మంది లబ్ధిదారులకు పెరిగిన పింఛన్ రూ.3 వేలతో రూ.4 కోట్ల 72 లక్షల 26 వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగా 658 పింఛన్‌లు మంజూరు అయ్యాయని వివరించారు. ఆర్సీపురం మండలంలో 11 గ్రామ సచివాలయాల పరిధిలో 5,702 మంది లబ్ధిదారులకు రూ.3 వేల పింఛన్‌తో రూ.1 కోటి 67 లక్షల 88 వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా 90 మందికి పింఛన్ లు మంజూరు అయినట్లు తెలిపారు. చంద్రగిరి మండలంలో 21 గ్రామ సచివాలయాల పరిధిలో 8,499 మంది లబ్ధిదారులకు రూ.3 వేలు చొప్పున పింఛన్ పంపిణీతో రూ.2 కోట్ల 44 లక్షల 67 వేలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే కొత్తగా 102 మంది అర్హులుగా పింఛన్ లు మంజూరు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడిఓ లు, ఆయా మండలాల పరిధిలోని పంచాయతీల సర్పంచ్ లు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### 6.47 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం

## సంతృప్తికరంగా దర్శించుకున్న భక్తులు

తెలిపారు. సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు మొత్తం 4.23 లక్షలు మంజూరు చేశామని, 3,24,102 మంది హాజరుకాగా, 90,850 మంది(21.5 శాతం) గైర్హాజరయ్యారని వెల్లడించారు. అదేవిధంగా, ఈ పది రోజులకు కలిపి 40.20 కోట్లు హుండీ కానుకలు అందాయని, 17.81 లక్షల మంది అన్నప్రసాదాలు, 35.60 లక్షల మంది లడ్డూ ప్రసాదాలు స్వీకరించారని, 2.14 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారని ఈవో తెలియజేశారు. అలిపిరి పాదాల మండపం వద్దగల రాతిమండపం కూలిపోయే స్థితికి చేరుకుందని, దీని పునర్నిర్మాణానికి సంబంధించి భారత పురావస్తు శాఖకు పలుమార్లు లేఖలు రాసినా స్పందన లేదని తెలిపారు.

## మొదటి పేజీ తరువాయి

నందలూరులోని శ్రీ సౌమ్యనాథస్వామివారి ఆలయ గోడ కూలిందని, దీనికి సంబంధించి పురావస్తు శాఖకు లేఖలు రాసినా స్పందించడం లేదని చెప్పారు. రాతిమండపాలు, ఆలయాల పునర్నిర్మాణానికి సంబంధించి టీటీడీలో ప్రత్యేకంగా ఆలయ నిర్మాణ విభాగం ఉందని, ఇక్కడ నిపుణులైన స్థపతులు ఉన్నారని వివరించారు. ఎస్వీ శిల్ప కళాశాల ఆధ్వర్యంలో ఎంతో మంది నిపుణులను తయారవుతున్నారని, వీరు విగ్రహాల తయారీతోపాటు, చక్కగా ఆలయాలు నిర్మించగలరని తెలియజేశారు. ఇటీవల జమ్మూకాశ్మీర్, వైజాగ్, హైదరాబాద్, ఒడిశా, కన్యాకుమారి, సీతంపేట, రంపచోడవరం ప్రాంతాల్లో అత్యంత సుందరంగా రాతి కట్టడంతో ఆలయాలు నిర్మించామని వెల్లడించారు. అలిపిరి నడకమార్గంలో ఏర్పాటుచేసిన ట్రాప్ కెమెరాల ద్వారా చిరుత, ఎలుగుబంటి సంచారాన్ని గుర్తించినపుడు వెంటనే భక్తులను అప్రమత్తం చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర అటవీశాఖకు 3.5 కోట్లు అందించామని, దీంతో అత్యాధునిక ట్రాప్ కెమెరాల కొనుగోలుతో పాటు ఇతర చర్యలు చేపడతారని చెప్పారు. మీడియా సమావేశంలో శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, విజివో నందకిషోర్, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణం పట్టదా...!

ప్రభుత్వం కేటాయించింది.ఆగమేఘాలపై భవన నిర్మాణ పనులను ప్రారంభించింది. గుత్తేదారు పునాదులు వేశారు. పిల్లర్ల నిర్మాణం చేపట్టారు.ఎన్నికలు రావడంతో పనులు ఆగిపోయాయి.అనంతరం తెదేపా అధికారం కోల్పోయింది.వైకాపా అధికారంలోకివచ్చింది.భవన నిర్మాణ పనులు చక చక సాగుతాయని మండల దళిత ప్రజానికం ఆశపడింది.వారి ఆశలు ఆవిరయ్యాయి.అంబేద్కర్ భవన నిర్మాణ పనులు ఊసెత్తిన పాపాన పోలేదు.పాలకులు అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేశారు.నాలుగున్నర ఏళ్లు గడిచిపోయాయి.కనీసం అంబేద్కర్ భవన నిర్మాణ పనులపై సమీక్షించిన పాలకుడే లేకపోయాడు.దీంతో అంబేద్కర్ భవన నిర్మాణం పునాదులుకే పరిమితమయ్యింది.మరోపక్క భవనానికి కేటాయించిన స్థలం ఆక్రమణకు గురవుతోంది.ప్రతి మూడు నెలలకోసారి జరుగుతున్న ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశంలో దళిత సంఘాల నేతలు ముక్తకంఠంతో భవన నిర్మాణం చేపట్టాలని పాలకులు అధికారుల దృష్టి తీసుకువచ్చిన పట్టించుకోలే నాదుడే దిక్కులేకపోయాడు.ఇది దళితులపై పాలకుల వివక్షకు పరాకాష్టని నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం..దళిత ఉద్ధారక పలుకులు పలికే నాయకులు అంబేద్కర్ భవన నిర్మాణంపై ఎందుకు దృష్టి పెట్టలేదని వారు ప్రశ్నించారు.మండలంలో సుమారు 22 వేలకు పైగా దళిత ప్రజల ఓట్లు ఉన్నాయి.దళితుల ఐక్యతతో పాలకుల పతనానికి కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఓటుతో తగిన బుద్ధి చెప్పేందుకు దళితులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్నదాన సేవా సంఘం వేణు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు బాస్ గణపతి, శివరాం, విశ్వనాథ్, గిరి, సుబ్రహ్మణ్యం, శంకర్రావు, గుణ, గుర్రప్ప, సురేంద్ర, తంగరాజు, బాబు, హరి, మునిరత్నం సుబ్బు, గోపీ, దొరస్వామి, దాము, గౌతమ్, సత్తి, కృష్ణాపురం పంచాయతీ నుండి బాలాజీ, సంఘీభావం తెలియజేశారు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా, ఊరూరా సమస్యలే...

పులివర్తి నాని పేర్కొన్నారు. మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటానని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అట్టడుగు ప్రజలకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డు, కొత్త పెన్షన్ లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వాన్ని ఈ సారి ఇంటికి పంపించాలన్నారు. ఈ పాలనలో విసిగి పోయామని ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తున్నారని పులివర్తి నాని అన్నారు. ఒక్క అవకాశం అంటే మోసపోయి ఓట్లు వేశామని, దీంతో తీవ్రంగా నష్టపోయామని స్థానికులు తెలిపారు. అన్ని అర్హతలు ఉన్న ఫించన్లు తొలగించారని, వైసీపీ సానుభూతిపరులకే ఇంటి పట్టాలు మంజూరు చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సమస్యలకు పరిష్కారం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తిరుపతి జనసేన పార్టీ నాయకుడు కిరణ్ రాయల్ పులివర్తి నానిని కలిసారు. ఇంటింటికి తిరుగుతూనే ప్రజా సమస్యలపై చర్చించారు. పులివర్తి నాని, ఆయన కుటుంబ సభ్యులు చేస్తున్న పోరాటం వృధా కాదని కిరణ్ రాయల్ అన్నారు. 2019లో ఓటమి పాలైన నిత్యం ప్రజా సమస్యలపై ఆయన చేస్తున్న పోరాటాలు ఆదర్శనీయమని కొనియాడారు. చంద్రగిరి చరిత్ర తిరగ రాయబోయేది పులివర్తి నానినే అని అన్నారు. జనసేన మద్దతు సంపూర్ణంగా ఉంటుందని కిరణ్ రాయల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

### పండుగ వాతావరణంలో

## పింఛన్‌ల పంపిణీ

నిర్మించుకున్నామన్నారు. భవిష్యత్తులో పేదవారికి అవసరమైన మరిన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. డిఆర్డిఏ పిడి తులసి మాట్లాడుతూ ప్రభుత్వం ఇది వరకు అందిస్తున్న సామాజిక పింఛన్ రూ.2,750 ను రూ.3,000 లకు పెంచడం జరిగిందని, జనవరి 02 నుండి ప్రారంభమవుతుందని, ఈ ఆర్థిక సహాయం ను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు. పాలాభిషేకం నిర్వహించిన అనంతరం జలకల కింద మంజూరైన బోర్ మోటార్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ లత బాలాజీ, సర్పంచ్ ధనంజయవర్మ, ఉపాధ్యక్షులు మణమ్మ, మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కృష్ణాపురం చాలా అధ్యక్షులు చందు రాజు, ఎంపీటీసీలు ఎంపీడీవో మోహన్ మురళి, తాసిల్దార్ రవికుమార్,మండల కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీటీసీలు సర్పంచులు మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో రసబసగా జరిగిన గ్రామసభ

ఎంపీటీసీ రాజేశ్వరి మాట్లాడుతూ జిల్లాలోని మేజర్ పంచాయతీ రేణిగుంట పంచాయతీ ప్రజలకు నిత్యం తాగినీటి సమస్యను సృష్టిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పంచాయతీ ప్రజలు కష్టాలను గాలికి వదిలేసి ఇటు పంచాయతీ పాలకమండలి కానీ, మండల స్థాయి అధికారులు కానీ వ్యవరిస్తున్నారని మరీ ముక్యంగా రేణిగుంట లో నీటి సమస్య తీవ్రంగా ఉందని పది రోజులు పైబడి నీళ్లు వదులుతున్నారని మహిళలు ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నీటి సమస్యను శాశ్వతం పరిష్కరం చూపకుండా అధికారులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు. ఆనంతరం సిపిఎం పార్టీ నాయకులు, సెల్వరాజ్, మట్లాడుతూ పంచాయతీ కార్యాలయానికి కుతపేట దూరంలో ఉన్న పాంచాల్ నగర్ ఓ ప్రవేట్ స్కూల్ వద్ద పంచాయతీ త్రాగునీరు బోరు వేసి పంచాయతీ స్వాధీనంలో ఉన్న స్థలంనూ అధికారి పార్టీకి చెందిన నాయకుడు ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపడుతుంటే పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పంచాయతీ స్థలాలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారు ఇకనైన పంచాయతీ అధికారులు పాలకమండలి సభ్యులు పంచాయతీలో తీర్మానం చేసి పంచాయతీ ద్వారా న్యాయస్థానం ఆశ్రయించి స్టే తెచ్చి పనులు ఆపించి పంచాయతీ స్థలాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

**ఏ.ఈ.ఆర్.డబ్ల్యూ.ఎస్ తప్పుదం అంటూ నిలదీత :** పట్నం నడిబడ్డలో ఉన్నటువంటి పాంచాలి నగర్ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా పంచాయతీ స్థలంలో ఉన్న పంచాయతీ బోర్ తొలగించి అధికారి పార్టీ నాయకుడు భూ అక్రమం చేసినప్పటికీ అందుకు సంబంధించి సంబంధిత అధికార అయినటువంటి ఏ.ఈ.ఆర్.డబ్ల్యూ.ఎస్ పావన్ కృష్ణను గ్రామ సభలో గట్టిగా నిలదీసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావణాన్. ఇంత బహిర్గంగా బోరు ఉన్న స్థానంలో కబ్జా గురవుతుంటే సమ్మతిత అధికారి అయ్యుండి ఉన్నదిగా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయకుండా నిర్లక్ష్యం ఏంటని గ్రామ సభలో గట్టిగా నిలదీయడంతో నీళ్లు నమిలిన ఏ.ఈ.ఆర్.డబ్ల్యూ.ఎస్. ఈ కార్యక్రమంలో. సిపిఎం పార్టీ నాయకులు వెంకటరమణ, కుప్పస్వామి, సెల్వరాజ్, హరినాథ్, సంబంధిత అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి విక్రమ్ అకాడమీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం విక్రమ్ టెన్నిస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా సీనియర్ నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ ఈనెల జనవరి 2024 3తేదీ నుంచి 9 తేదీ వరకు దక్షిణ కైలాసగిరి కాలనీలోని విక్రమ టెన్నిస్ అకాడమీలో జరుగుతుంది. ఇందులో 35, 45, 55, 65, 70 వయస్సు వారికి సింగిల్స్, డబుల్స్ రూపంలో ఉండగా 75 పైబడిన వారికి డబుల్స్ పోటీలు మాత్రమే నిర్వహిస్తామని, విజేతలకు ప్రైజ్ మని కూడా ఉంటుందని టోర్ని నిర్వాహకులు తెలిపారు. సదరు కార్యక్రమం విక్రమ్ విద్యాసంస్థలు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి టెన్నిస్ క్రీడాకారులు నిర్వహించుచున్నారు కావున శ్రీకాళహస్తి ప్రజలు ఈ పోటీలను తిలకించి క్రీడాకారులు ఉత్తేజబరచి ఈ యొక్క టెన్నిస్ టోర్నమెంట్ జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

## యాస్మిన్ కు అన్ని రకాలుగా సహాయం

**- వైసీపీ మహిళ నేత బియ్యపు పవిత్ర రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తి పట్టణం 15వ వార్డులో నివాసముంటున్న యాస్మిన్ అనే మహిళకు గత కొద్ది రోజులు క్రితం ఆక్సిడెంట్ అవ్వడంతో,ఆమె జీవనాధారం కోల్పోయి ఇంట్లో ఉండవలసిన పరిస్థితి వచ్చింది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి వారి పరిస్థితిని చూసి, కుటుంబ జీవనాధారం కోసం బంక్ ను అందచేస్తాం అని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం రోజు వారికి బంక్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వైఎస్ఆర్సీపీ వార్డ్ నాయకులు అస్లం శ్రీపవిత్ర రెడ్డి చేతులు మీదుగా యాస్మిన్ కుటుంబంకి ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులను అందజేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి బాగుపడే వరకు నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సహాయాన్ని అందజేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా సంకోచించకుండా తమ నాయకుడు బియ్యపు మధుసూదన్ రెడ్డికి తెలియజేస్తే వెనువెంటనే వారికి కావలసిన సహాయాన్ని అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు అశ్లం, సాగీర బీ,షర్మిల టాగోర్, చాన్ బాషా, పట్టాన్ ఫరీద్, ఫజల్, ఇస్మాయిల్, హారి, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గజరాజుల బీభత్సం - ఇల్లు పంట పొలాల ధ్వంసం

### - పట్టించుకోని అధికార యంత్రాంగం





**గంగవరం మేజర్ న్యూస్**

గజరాజుల బీభత్సానికి ఇల్లు, పంట పొలాలు ధ్వంసం అయ్యాయని బాధితులు బోరున విలపించారు. మండలంలోని కొత్తపల్లె పంచాయతీ కె.సి పెంట గ్రామంలోకి మంగళవారం తెల్లవారుజామున ఏనుగులు చొరపడ్డాయి. గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఏనుగుల దాడులకి మా గ్రామంకు నష్టాలు జరుగుతూనే ఉన్నాయని అదేవిధంగా మంగళవారం తెల్లవారుజామున ఊరి చివరన ఉన్న రఘు ఇంటి పైకి చొరబడి ఇల్లును, గడ్డివామును ధ్వంసం చేశాయన్నారు. గడ్డివాము కింద పాడిఆవు ఉండడంతో ఆ గడ్డివాము ఆవుపై పడి తీవ్రంగా గాయపడిందన్నారు. ఆ ఆవు తీవ్రంగా గాయపడి లేవలేని పరిస్థితిలో ప్రాణాలతో కొట్టుమెట్టాడుతుందన్నారు. ఇలా ఒకటి రెండు కాదు ఏనుగుల వల్ల మా గ్రామం అనేకసార్లు అనేక తీవ్ర నష్టాలకు గురవుతున్నామని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మా గోడును పలుమార్లు అటవీ శాఖ అధికారులకు విన్నవించుకున్నను ఫలితం మాత్రం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏనుగుల దాడిలోనష్టపోయిన రఘు కుటుంబానికి ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించాలని అలాగే మా గ్రామంలోకి ఏనుగులు చొరపడకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని అటవీ శాఖ మరియు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని గ్రామస్తులు వేడుకుంటున్నామన్నారు.

## ఏపీఎన్‌జీఓ ల సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకుంటాం : కలెక్టర్



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** ఏ పీ ఎన్ జీ ఓ ల సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. మంగళవారం నగరం లోని స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ నందు ఏపీ ఎన్జీవో జిల్లా సంఘం జిల్లా అధ్యక్షులు కె వి రాఘవులు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లు ఆ సంఘం నాయకులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏపీఎన్జీవో సంఘం క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రఘు, అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, మహేష్, రమేష్ చిత్తూరు తాలూకా అధ్యక్షులు భాను ప్రకాష్, గురునాథం, సుభాన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమిత్ర ఉద్యోగలకు దరఖాస్తు చేసుకోండి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

జిల్లాలో డాక్టర్ వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ లోని 8 ఆరోగ్యమిత్ర, 1టీం లీడర్ ఉద్యోగాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జిల్లా సమన్వయ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆరోగ్య మిత్ర ఉద్యోగాలు ఔట్సోర్సింగ్ పద్ధతితో రోస్టర్ ప్రకారం ఓ.సి (జె)-1, 2-బి.సి (ఏ)-1, 3-ఓ.సి (జె)-1, 4-ఓ.సి (జె)-1, 5-(ఈడబ్ల్యూఎస్) -1, 6-ఎస్ .టి. -1. 7-ఓ.సి (జె)-1, 8- బి.సి (బి)-1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నిర్ణిత ప్రొఫార్మాలో ఈనెల 6వ తేదీ సాయంత్రం 5 లోపు ఓల్డ్ మెటర్నిటీ హాస్పిటల్ భవనం అలిపిరి రోడ్ లోని డా.వై ఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారికి అందజేయాలన్నారు. ఇతర వివరాలకు ఈ క్రింది 9281068155 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## ఎంసీ విజయనందర్ రెడ్డి కి టికెట్ ఖరారు

### స్వగ్రామంలో సంబరాలు



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ కొత్తపల్లిమిట్ట లో విజయానంద రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఖరారు అయిన సందర్భంలో ఎంసీ విజయానంద రెడ్డి స్వగ్రామంలో స్థానిక నాయకులు జై చంద్రారెడ్డి (స్కైలా) యుగంధర్ ఆధ్వర్యంలో కొత్తపల్లిమిట్ట లో బాణా సంచ పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో సాము సుధాకర్ రెడ్డి గోవిందరెడ్డి చంద్రారెడ్డి ఆపురయ్య మాధవ చంద్రశేఖర్ రెడ్డి విజయబాబు ఎన్ గోవింద్ రెడ్డి బాలసుబ్రమణ్యం రెడ్డి ఆపూరు దొర వేలు నీలమ్మ కృష్ణయ్య పెరుమాళ్ శేషాద్రి మాధవన్ భరత్ ధరణి సురేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవిందదామం నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



గోవిందదామం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం గోవింద దామం ఆవరణలో నూతన అధ్యక్షుడుగా మాగం హేమచందర్, కార్యదర్శిగా లక్ష్మీదేవి, కోశాధికారిగా జీవన కుమర్ల చే పూర్వపు అధ్యక్షుడు ఆదం సుధాకర్ రెడ్డి గోవిందదామంలోని శ్రీసంకల్ప సిద్ధి మహాగణపతి ఆలయం వద్ద ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాగం హేమచందర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ వారు రోటరీ క్లబ్ వారికి కేటాయించిన స్థలంలో వీరబాబు సత్యహరిచంద్ర హిందూ రుద్రభూమి, ఆర్యవైశ్య అఫీషియన్స్ అండ్ ప్రొఫెషనల్ సంస్థలను కలుపుకొని మహా ప్రస్థానం సేవా మితిగా రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. ఎంతో మంది దాతల దాతృత్వంతో నిర్మించి మున్సిపల్ కార్పొరేషన్ వారి సహకారంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ నూతన కమిటీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ రిటైర్డ్ ఉద్యోగి ఆదిలక్ష్మి గోవింద దామంకు రూ.10వేలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు, దాతలు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాజ్కు ఆర్, తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మోహన్ రాజు పాల్గోన్నారు.

## పురాతన గోడ కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మృత్యుంజయ స్వామి ఆలయం పక్కనే ఉన్న పురాతన గోడ కూల్చి వేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మృత్యుంజయ స్వామి ఆలయం పక్కన కూల్చి వేసిన పురాతన గోడను మంగళవారం ఆయన తెలుగుదేశం పార్టీ నేతలతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన ఆలయం బయట మీడియాతో మాట్లాడారు. ప్రముఖులకు ఆశీర్వచనం ఇవ్వడానికి స్థలం లేదనే సాకుతో ఎన్నో వందల ఏళ్ల కిందట రాజులు నిర్మించిన గోడను దేవదాయశాఖ అనుమతి లేకుండా కూల్చి వేయడం బాధాకరమన్నారు. ఇలా చేయడం వలన హిందువుల మనో భావాలు దెబ్బతింటాయన్నారు. ముఖ్యమంత్రి జగన్ కు చర్చిల మీద ఉన్న ప్రేమ హిందూ దేవాలయాలపై లేదన్నారు. .గన్ కు చర్చిలపై ప్రేమ ఉండటం తాను తప్పు బట్టడం లేదని. అయితే హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఆలయాలను కూల్చడం సమంజసం కాదన్నారు. ముక్కంటి ఆలయంలో పురాతన గోడ కూల్చి వేయడంపై తాను ప్రతిపక్ష నేతగానే కాకుండా ఒక హిందువుగా ప్రశ్నిస్తున్నానన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఒత్తిళ్లుతో ముక్కంటి ఆలయంలో ఆగమ శాస్త్ర నియమాలకు విరుద్ధంగా అధికారులు నిర్ణయాలు తీసుకుంటూ విమర్శలు పాలవుతున్నారని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. ఇలా చేసే వారిపై దేవదాయ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అక్రమార్కులకు, అర్హత లేని వారికి అందలం వేసి దేవుని సొమ్ము దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. జైలుకు వెళ్లి వచ్చిన అధికారులకు కూడా ఆలయంలో పెద్ద పీట వేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఇలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిర్మాణాల పేరుతో ముక్కంటి ఆలయ నిల్వ సొమ్ము ఖాళీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ లో ముసుగు దొంగ హాల్ చల్



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఎస్ఆర్ పురంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నందు ముసుగు దొంగ హల్ చల్ చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఆర్ పురం ఎస్సై షేక్షావలి కథనం మేరకు... ఎస్ఆర్ పురం మండల కేంద్రమైన చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నందు సోమవారం రాత్రి గుర్తుతెలియని ముసుగు దొంగ చొరబడి పెట్రోల్ బంక్ సిబ్బంది నిద్రిస్తుండగా వారిని లాక్ చేసి కౌంటర్లో ఉన్న 2 లక్షల 40 వేల రూపాయలను దొంగిలించారు. అనంతరం ముద్దుకుప్పం చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి లక్ష్మీపురం సర్కిల్ వద్ద ఉన్న నయరా పెట్రోల్ బంక్ వద్ద వెళ్లి దొంగలించడానికి ఆఫీస్ తలుపులు పగలకొట్టడానికి ప్రయత్నం చేశాడు. ఎంతసేపటికి తలుపులు రాకపోవడంతో వెనుతిరిగాడు.ఇండియన్ పెట్రోల్ బంక్ యజమాని గోపి ఫిర్యాదు మేరకు ఎస్ఐ షేక్షావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:**

చౌడేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ప్రభుత్వం ఇటీవల పెంచిన పెన్షన్ రూ: 3వేలు చొప్పున లబ్ధిదారులకు అందించడంతోపాటు కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి హాజరు కానున్నారు. ఈ కార్య క్రమానికి ప్రజాప్రతినిధులు,అధికారులు, ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్ అన్నారు.

# చిత్తూరు మున్సిపాలిటీలో అవినీతి కంపు

## - అక్రమాల పైన ఏసీబీ చేత విచారణ జరిపించాలి - చిత్తూరు టీడీపీ నాయకులు డిమాండ్




**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు మున్సిపాలిటీలో రోజురోజుకీ అవినీతి అక్రమాల హెచ్చు మీరుతున్నాయి. వసూలు రాజాలు దాటికి సామాన్య ప్రజలు బెంబేలు ఎత్తిపోతున్నారు. ముఖ్యంగా అవినీతిపైన పత్రికలలో రోజురోజుకీ వార్త కథనాలు ప్రచురితమైనప్పటికీ కూడా అధికారులకు కనీసం చీమకుట్టినట్టు కూడా లేదు. ఒకపక్క పట్టణ ప్రణాలిక విభాగం, మరొకక్క రెవిన్యూ విభాగం, పరోపక్క ఇంజనీరింగ్ భాగంలో అక్రమార్కుల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోతుంది. అందినకాడికి దోచుకోవడం ,దొరికిన కాడికి దోచుకోవడంగా ఉంది. అధికారుల తీరు. ముఖ్యంగా రెవిన్యూ విభాగంలో అయితే పన్నులు వసూలు చేయకుండా, లంచాలు వసూలు చేసి మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారు. పట్టణ ప్రణాళిక అయితే ఏ భవన నిర్మాణానికి అనుమతి రావాలన్న చేతులు తడపాల్సిందే! టైటిల్ మార్పులు చేయాలన్న చేతులు తడపాల్సిందే! ఇంజనీరింగ్ విభాగంలో అవినీతి గురించి అసలు చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా డీజిల్ కుంభకోణం పెద్ద ఎత్తున జరిగింది. మున్సిపాలిటీలో చెత్త సేకరించే వాహనాలు ఎక్కువగా కిలో మీటర్లు తిరిగినట్టు ఎం. బుక్కులో రాసుకుని పెద్ద ఎత్తున నకిలీ బిల్లులు పెట్టి లక్షలాది రూపాయలు స్వాహా చేసి ఉన్నారు. డబ్బులు ఇవ్వానిదే ఏ పని జరగటం లేదని వైసీపీ కార్పొరేట్లు ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి నెలకొని ఉంది. మున్సిపాలిటీలో రోజువారి కార్యక్రమాల్లో కూడా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రజలు ఈ అవినీతికి బెంబేలెత్తిపోతున్నారు. మరోపక్క చిత్తూరు పట్టణంలో పారిశుధ్యం పూర్తిగా లోపించింది. ఎక్కడ చూసినా దోమలు! ఎక్కడ చూసినా చెత్త! కాలవలలో మురుగు పేర్కొని పోయి ఉంది! కనీసం ఫాగ్గింగ్ చేసే నాథుడు లేదు! కుక్కలు, పశువులు స్వైర విహారం చేస్తున్నాయి. చిత్తూరు ప్రజలు విష జ్వరాలతో అల్లాడుతున్నారు! మున్సిపల్ ఉద్యోగులు కనీసం అవినీతి గురించి పట్టించుకున్నటువంటి దాఖలాలు లేవు. చిత్తూరు మున్సిపాలిటీలో జరుగుతున్నటువంటి టౌన్ ప్లానింగ్ విభాగంలో, రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతి, జరిగినటువంటి కుంభకోణం పైన ఏసీబీ చేత విచారణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ మేషక్, తెలుగుదేశం పార్టీ చిత్తూరు రూరల్ ప్రెసిడెంట్ ససికర్ బాబు, చిత్తూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మంజు తదితరులు పాల్గొన్నారు.

## జిజేయం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేల్ మరువత్తూర్ ఓంశక్తి భక్తుల యాత్రకు ఉచిత బస్సులు ఏర్పాటు



ఓంశక్తి భక్తుల చీరలు అందజేస్తున్న జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ చెన్నకేశవులు నాయుడు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**

చిత్తూరు రూరల్ మండలం తుమ్మిందపాళ్యం పంచాయతీలో వివిధ గ్రామాల ఓంశక్తి భక్తుల ఆహ్వానం మేరకు మంగళవారం రాత్రి ఓంశక్తి పూజలకు, అన్నధానం కార్యక్రమాలకు హాజరైన జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మెన్ గురజాల జగన్ మోహన్ తండ్రి సంస్థ నిర్వాహకులు గురజాల చెన్నకేశవులు నాయుడు , మెల్ మరువత్తూరు యాత్రకు జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంచాయతీలోని భక్తులకు ఏర్పాటు చేసిన ఏడు ఉచిత బస్సులకు ప్రత్యేక పూజలు నిర్వహించి బస్సు యాత్రను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఉచిత చీరలు మేల్ మరువత్తూరు యాత్రకు వెళ్లి రావడానికి ఉచిత బస్సులను ఏర్పాటు చేసిన సంస్థ చైర్మన్ గురజాల జగన్ మోహన్ కు భక్తులు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## స్నేహ పూర్వక వాతావరణంలో ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలు

- రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంకు ఎంపీపీ పద్మప్రియ గైర్హాజరు




ఇందిరానగర్ సర్పంచ్ సల్లా వీరభద్రయ్య

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** వరదయ్యపాలెం మండలం,ఇందిరానగర్ సచివాలయ పరిధిలో, గోవర్ధనపురం ఉన్నత పాఠశాల సమీపంలో ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలను స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందివచ్చిన అవకాశంను యువత సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. స్థానిక ఇందిరానగర్ సర్పంచ్ సల్లా వీరభద్రయ్య మాట్లాడుతూ ఆటలు స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగాలని, యువత తమ ప్రతిభను చాటుకునేందుకు చక్కని అవకాశంను రాష్ట్రప్రభుత్వం కల్పించినదని అన్నారు. ముస్లిం పాలెం సర్పంచ్ అబ్దుల్ మజీద్ మల్లంగ్ మాట్లాడుతూ సామర్థ్యం కలిగిన ఆటగాళ్లుకు గుర్తింపు లభిస్తుందని,తద్వారా రాష్ట్ర,జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం ఉంటుందని, తద్వారా ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, ఇందుకోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఈ కార్యక్రమంను రూపకల్పన చేశారని అన్నారు. రాష్ట్ర మైనారిటీ కమిటీ కార్యదర్శి షేక్ అబ్దుల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాన్ని నెరవేర్చడంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి,ప్రణాళికబద్దంగా ఆటలు షెడ్యూల్ లు, గ్రామాల్లోని క్రీడాకారులకు సమాచారం అందించి, అందరూ పాల్గొనేవిధంగా చొరవ చూపాలని అన్నారు. తాము ఇలాంటి ప్రోత్సాహం గతంలో లేక సత్తా ఉన్నా, జాతీయ స్థాయిలో రాణించలేక పోయామని,నేడు ఆ అవకాశం సీఎం కల్పించారని,దీన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఇంతటి కార్యక్రమంకు స్థానిక ఇందిరానగర్ ఎంపీటీసీ ఐన మండల అధ్యక్షులు పద్మప్రియ గైర్హాజరయ్యారు. గతంలో కూడా చేపట్టిన కొన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు పద్మప్రియ గైర్హాజరు కావడం చర్చనీయ అంశంగా మారింది. ఆమె కుటుంబ సభ్యులు పాల్గొంటారన్న ఆలోచనతో సుమారుగా కార్యక్రమంను రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభించినప్పటికీ ఎంపీపీ గానీ,కుటుంబసభ్యులు గానీ పాల్గొనకపోవడం క్రీడాకారులను కొంత నిరుత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంరాజు,జేసిఎస్ కన్వీనర్ కె వెంకటయ్య, యన్నం రాజేంద్రప్రసాద్, సుబ్రహ్మణ్యం, మహేంద్ర, గురుస్వామి, తదితర వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష-2 : కమిషనర్ హరిత



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

నేటి నుంచి జూన్ 30 వరకు 2వ దశ జగనన్న ఆరోగ్య సురక్ష జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని దాదాపు 90% గృహాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని, అందులో భాగంగా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం జగనన్నఆరోగ్య సురక్ష - 2 పేరుతో ప్రజాహిత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గతంలో జరిగిన ఆరోగ్య సురక్షలో భాగంగా ప్రతి కుటుంబ సభ్యున్ని వారి ఇంటికే వెళ్ళి 7 రకాల పరీక్షలు చేపట్టాలని, దానికి అనుగుణంగా ప్రస్తుతం నగరంలో 103 సచివాలయాలలో జూన్ 30 వరకు మెడికల్ క్యాంప్స్ జరుగుతాయని తెలిపారు. వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో స్పెషలిస్టులచే వైద్యపరీక్షలు జరుగుతాయని కమిషనర్ తెలిపారు. దీనికోసం నగరపాలక సంస్థలో 4 టీములను ఏర్పాటు చేశామని ఆ టీంలు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష - 2 పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి - కమీషనర్ డా. జె అరుణ



పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలని అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న నగర కమీషనర్ అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక పరిధిలో ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి కనీస వసతులపై నివేదిక సమర్పించాలని నగర కమిషనర్ డా. జె అరుణ నగర పాలక అధికారులను ఆదేశించారు. మంగళవారం కమీ షనర్ నగర పాలక కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నగర పాలక పరిధిలోని మొత్తం 150 పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించాలని విద్యుదీకరణ, నీటి సరఫరా, ఫర్నిచర్, మరుగుదొడ్లు, ర్యాంపు నిర్మాణంపై నివేదిక ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకా ఏమైనా పనులు చేయాలో తెలుపుతూ నివేదిక సమర్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిశీలన కోసం అధికారులను బృందాలుగా ఏర్పాటు చేశారు. నగర పాలక పరిధిలో నేటి నుంచి నిర్వహించనున్న ఆరోగ్య సురక్ష క్యాంపుల నిర్వహణపై కమిషనర్ డా. జె అరుణ నగర పాలక అధికారులు, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన షెడ్యూల్ వారీగా క్యాంపుల నిర్వహణ పక్కాగా చేపట్టాలన్నారు. క్యాంపులకు అవసరమైన ఏర్పాట్లను సంబంధిత అధికారులు ముందస్తుగా పూర్తి చేయాలని, కౌంటర్ల ఏర్పాటు నిర్వహణ పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే పూర్తిచేసేలా పర్యవేక్షిం చాలన్నారు. క్యాంపు రోజున నిర్దేశించిన విభాగాల వైద్యులు హాజరయ్యేలా సమన్వయం చేయాలన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ గోమతి, ఏసిపీ రామకృష్ణుడు, సీఎంఎం గోపి, ఆర్వో గోపాలకృష్ణ వర్మ, డీఈలు, ఏఈలు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

**- దాతలకు మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రామ్ పిలుపు**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
సుదూర ప్రాంతాల నుంచి సిమ్స్‌లో శస్త్ర చికిత్సలకు కోసం విచ్చేసే పేద రోగుల ప్రాణ రక్షణకై దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రామ్ పిలుపునిచ్చారు. స్విమ్స్ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలకు, కేన్సర్, ఇతర రోగులకు అవసరమయ్యే రక్తంను సేకరించడానికి దాతలు రక్తదానం చేయాలని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదానం చేసే దాతలు సిమ్స్ లోని బ్లడ్ బ్యాంకు విభాగానికి నేరుగా లేదా ల్యాండ్ లైన్: 0877-2287777 ఎక్స్టెన్షన్ 2249 ఫోన్ నంబర్లను సంప్రదించి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు.

## జగనన్న స్పందన సమస్యలు పెండింగ్ పెట్టద్దు : కమిషనర్ హరిత



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** జగనన్న స్పందనకు వచ్చిన సమస్యలను పక్కన పెట్టకుండా తక్షణ పరిష్కారం మార్గం చూపాలని, పరిష్కారమైన సమస్యలను స్పందన డాష్ బోర్డులో అప్లోడ్ చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత పిలుపునిచ్చారు. కార్పొరేషన్ కార్యాలయంలో అన్ని విభాగాల అధిపతులతో కమిషనర్ ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ... జగనన్న స్పందన, డయల్ యువర్ కమిషనర్, స్పందనలో వచ్చే ప్రజా పిర్యాదులను ఆలస్యం కాకుండా పరిష్కరించాలన్నారు. వై.ఎస్.ఆర్ ఫింక్షన్ కానుక ఉత్సవాలను సీఎం జగన్ ప్రారంభించారని, ఈ నెల 8 వరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం జీవకోనలో నిర్వహించే ఫింక్షన్ కానుక ఉత్సవాలకు సమీపంలోని 10 వార్డులలో లబ్ధిదారులను ఆహ్వానించాలని, ఉత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. నిర్మాణాల్లో వున్న జగనన్న ఇళ్ళ వద్దకు లబ్ధిదారులను తీసుకెల్లి జియో ట్యాగింగ్ వేయించాలని, ఇందుకు లబ్ధిదారులకు సమాచారం ఇచ్చి, వారిని వారి ఇంటి నిర్మాణాల వద్దకు పంపిస్తే, హౌసింగ్ అధికారులు జియో ట్యాగింగ్ చేయిస్తారని కమిషనర్ వివరించారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది క్రీడాకారులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ వైద్య శిబిరాలకు చిక్సితలు అవసరమైన వారిని జనవరి 3 నుండి జూన్ 30 వరకు జరిగే మెడికల్ క్యాంపులకు పంపించేందుకు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్ల సహకారంతో కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, సెక్రటరీ రాధిక, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, ఫైర్ అధికారి శ్రీనివాస రావు, మేనేజర్ చిట్టిబాబు, డిఈలు, ఆర్.ఐలు, సూపర్డెంట్లు పాల్గొన్నారు.

## నేడే పట్టణంలో పింఛన్ మహోత్సవం

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు పురపాలక సంఘ పరిధిలోని మరియు రూరల్ మండలానికి సంభందించిన జనవరి -2024 మాసము నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రభుత్వము వారు కొత్తగా మంజూరు చేయబడిన వై.యస్.ఆర్. పింఛన్ కానుక మరియు జనవరి -2024 మాసము నుండి 2750 నుండి 3000 పెంచబడిన పెంచి ఇస్తున్న వై.యస్.ఆర్. పింఛన్ కానుకను తేది:03.01.2024 మధ్యాహ్నము 3.00 నిమిషాములకు పలమనేరు పురపాలక సంఘము కార్యాలయము నందు చైర్ పర్సన్, శ్రీమతి జి .చాముండేశ్వరి సుధాకర్ అధ్యక్షత న ఎమ్మెల్యే డా.యన్.వెంకటేగౌడ చేతుల మీదగా నూతనముగా మంజూరు కాబడిన వై.యస్.ఆర్. పింఛన్ కానుక పంపిణి కార్యక్రమము జరపబడును కావున, పై తెలిపిన కార్యక్రమముకు గౌరవ వైస్ చైర్ పర్సన్-మరియు వైస్ - చైర్మెన్ తోపాటు గౌరవ వార్డు కౌన్సిల్ సభ్యుల తోపాటు పట్టణ పరిధిలో గల ప్రజా ప్రతినిధులు సదరు కార్యక్రమంకు హాజరు కావాలని మున్సిపల్ కమీషనర్ కిరణ్ కుమార్ మరియు ఎమ్మెల్యే కార్యాలయం వేరు వేరుగా ఓ ప్రకటనలో తెలిపారు.

# జాబ్ క్యాలెండర్ ను సమాధి చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి

**- జనవరి 1న జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులు మోసం చేసిన జగన్ రెడ్డి**
**- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్ సమాధికి పిండ ప్రధానం చేస్తూ నిరసన**

**తిరుపతి, మేజర్‌న్యూస్:**
ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానంటూ నిరుద్యోగ యువతీ, యువకులను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు చెప్పారు. తిరుపతిలో మంగళవారం తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనిమిని రవి నాయుడు ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు జగన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాబ్ క్యాలెండర్ కు సమాధి సమాధి కట్టి పిండ ప్రధానం చేస్తూ వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి నిరుద్యోగంలను యువతను మోసగించేలా ప్రతి సంవత్సరం ఒకటో తారీఖున క్యాలెండర్ ఎలా మారుతుందో అదే రోజున జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాను అని యువత, నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల 35 వేల పోస్టులను, 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీని, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 6000 పోస్టులను, ఇతర శాఖలో ఖాళీగా ఉన్న ప్రతి పోస్టును జాబ్ క్యాలెండర్ లో పెట్టి నోటిఫికేషన్ విడుదల చేస్తామని మాట ఇచ్చి నిరుద్యోగుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి 2020, 21 ,22, 23 ,24 సంవత్సరాల్లో జనవరి ఒకటో తారీఖున జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోను సజీవ సమాధి చేశారంటూ ఆయన



ఆగ్రహం వ్యక్తం చేశారు.. జగన్మోహన్ రెడ్డి జాబ్ కేలండర్ ప్రకటిస్తారని కోటి ఆశలతో ఎదురుచూసిన యువత ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కొన్ని వేల మంది నిరుద్యోగులు చనిపోయారని డ్రగ్స్ కు బానిసలు అయ్యారని వీటన్నిటికీ కారణం జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మోసపూరిత జాబ్ కేలండర్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులను నయ వంచన చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని సజీవ సమాధి చేస్తామంటూ, బంగాళాఖాతంలో కలిపేస్తామంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తే మన జీవితాలు మారిపోతాయి మన తల్లిదండ్రులను బాగా చూసుకోవచ్చు అని ఆశపడిన యువత తల్లిదండ్రులకు మొహం చూపించలేక ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఆత్మహత్యలు జగన్మోహన్ రెడ్డి చేసిన హత్యలుగా భావించాలని ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆయన అన్నారు. చివరి సంవత్సరమైనా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారేమో అని వేచి చూసిన యువత కళ్ళల్లో కారం కొట్టారని జగన్ మోహన్ రెడ్డికి పతనం స్టార్ట్ అయిందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ప్రతి గ్రామానికి వెళ్లి నిరుద్యోగుల మోసం చేసిన తీరును వివరిస్తారని, నిరుద్యోగ యువతతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అదే నిరుద్యోగులతో రాష్ట్రం నుంచి తరిమికొట్టేలా కార్యక్రమం రూపొందిస్తున్నామని శ్రీనివాసులు అన్నారు. అనంతరం తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, మాట్లాడుతూ రాష్ట్రంలో యువత నిరుద్యోగుల కు ఉద్యోగాలు లేక ఉపాధి లేక రోడ్డు మీద నిరసన వ్యక్తం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడంలేదని గత నాలుగు సంవత్సరాలుగా జాబ్ క్యాలెండర్ ఎప్పుడు ప్రకటిస్తావు జగన్ రెడ్డి అంటూ నిరసన వ్యక్తం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో నిద్రపోతున్నాడని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరుద్యోగుల కాళ్లు పట్టుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగుల చావులకు కారణమయ్యాడని నిరుద్యోగులంతా పొట్ట చేత పట్టుకొని రోడ్డు మీద నిరసనలు వ్యక్తం చేస్తున్నారని నిరసన వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులతో ఒక్కరోజు కూడా మాట్లాడని జగన్మోహన్ రెడ్డి వారిపై కేసులు బనాయిస్తున్నారని నిరుద్యోగుల వ్యతిరేక ఓటుతోనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పతనమవుతుందని ఇది తధ్యమని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి తోటవాసు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కరణం సందీప్ ,రంజిత్ నాయుడు, శ్రీరాం బాబి, లోకేష్, గోపి, డిజె ప్రసాద్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులకు వన్ వీక్ ప్రోగ్రాంపై శిక్షణ



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని సాహిత్య విభాగం ఆధ్వర్యంలో పండిత జగన్నాధులు రచించిన రసగంగాధరం మహిమబట్టు వ్యక్తివివేకంపై అధ్యాపకులకు వారం రోజులు పాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం విశ్వవిద్యాలయంలోని రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయం సాహిత్య విభాగం పూర్వ ఆచార్యులు రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు కొంపెల్ల రామ సూర్యనారాయణ, విశిష్ట అతిథులుగా కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం పూరి క్యాంపస్లో పనిచేసి రిటైర్డ్ ప్రొ.సూర్యమణి రత్ విచ్చేసి సరస్వతీ పూజ నిర్వహించి శిక్షణను ఆరంభించారు ఈ సందర్భంగా ప్రొఫెసర్ కొంపెల్ల రామసూర్యనారాయణ మాట్లాడుతూ అధ్యాపక వృత్తి ఎంతో గౌరవప్రదమైనదన్నారు. ఈ వృత్తిలో ఎవరైతే ఉన్నారో వారు ప్రతి దినం నూతన ప్రక్రియలను, పద్ధతులను తెలుసుకొని విద్యార్థులకు అత్యంత మనోరంజకంగా, ఆకర్షణీయంగా విద్యను బోధించాలని తెలిపారు. ఈ అధ్యాపక అభ్యుదయ వన్ వీక్ ప్రోగ్రాం ద్వారా అధ్యాపకులకు మరిన్ని విషయాలలోతైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించి, ఆనందాన్ని వ్యక్తం చేశారు. సాహిత్య శాస్త్రాన్ని విద్యార్థులకు అత్యంత మనోరంజకంగా ఏ విధంగా బోధించాలో ఈ ప్రోగ్రాం ద్వారా తెలియజేశారు. అనంతరం ప్రొఫెసర్ సూర్య మణిరత్ మాట్లాడుతూ ఈ ఎఫ్.డి.పి కార్యక్రమం అనేటువంటిది ప్రత్యేకించి అధ్యాపకులకు శిక్షణ ఇచ్చి, తద్వారా నూతన విధానాలను, నూతన పద్ధతులను అనుసరించి ఏ విధంగా పాఠ్య బోధన చేయాలి అనే విషయం పైన ఇక్కడ వారం రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు ఇక్కడకి విచ్చేసి ఆ ప్రశిక్షణ కార్యక్రమంలో పాల్గొని, కొత్త కొత్త మెలకువలు తెలుసుకొని, తద్వారా ఉత్తమ బోధన చేయాలని ఆకాంక్షించారు. సాహిత్య సంస్కృతి డీన్ ప్రొ.సి.లలితారాణి మాట్లాడుతూ సాహిత్య సంస్కృతి స్కూల్ ద్వారా ఇటువంటి కార్యక్రమాలు ఆనందదాయకంఅని, ఆ విభాగానికి గౌరవాస్పదమని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు అందరూ కూడా ఉత్తమ శిక్షణ పద్ధతులు తెలుసుకొని తద్వారా బోధన చేయాలని వివరించారు. విశ్వవిద్యాలయం ప్రోక్టర్ సాహిత్య విభాగం ఆచార్యులు ప్రొ.సత్యనారాయణ ఆచార్య మాట్లాడుతూ ఉత్తమ బోధన పద్ధతులు చక్కని కౌశలాలు దీని ద్వారా తెలియజేయడం జరుగుతుందని వివరించారు. కోఆర్డినేటర్, సాహిత్య విభాగము అధ్యక్షులు ప్రొ.సి.రంగనాథన్ మాట్లాడుతూ సాహిత్య శాస్త్రంలో, సాహిత్య విభాగంలోని అధ్యాపకులకు మరియు విశ్వవిద్యాలయ అధ్యాపకులకు ప్రత్యేకించి ప్రశిక్షణ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆవశ్యకమని, అదేవిధంగా నూతన విద్యా విధానం 2020 లో పేర్కొన్న కొత్త విధానాల్ని ఈ ప్రశిక్షణల ద్వారా అధ్యాపకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం సాహిత్య విభాగం ఆచార్యులు, విభిన్న విభాగాల ఆచార్యులు, స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సముద్రాన్ని తలపిస్తున్న తిరుప్పావై మార్గం

**- ప్రజా సమస్యలు కార్పొరేషన్ అధికారులకు పట్టవా : ఆఫ్ నేతలు**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నూతనంగా కార్పొరేషన్ నిర్మించిన తిరుప్పావై మార్గం జలమయంతో సముద్రాన్ని తలపిస్తున్నదని, తక్షణమే కార్పొరేషన్ అధికారులు రోడ్డుపై నిలిచిన మురిగి నీరును వెంటనే పరిష్కరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్ డిమాండ్ చేశారు. సామాన్యుడు శంఖారావం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం ఏడవ రోజు 6 వార్డులో ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడివాక చందు, జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ కోఆర్డినేటర్ నీరు గట్టు నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి నగర్, మారుతి నగర్, కొత్తపల్లి, కొర్లగుంట ప్రాంతాల్లో సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ తిరుపతి నగరంలో ప్రభుత్వం కోట్ల రూపాయలు పెట్టి రోడ్లు విస్తరణ పనులు చేశామని చెబుతున్నారు. అయితే కళ్లెదుటే సుధీర్ఘ కాలంగా తిరుప్పావై రోడ్డు మార్గం పైకి మురుగు నీరు చేరిపోయి సముద్రాన్ని తలపించేలా ఉంటే పరిష్కరించకుండా కార్పొరేషన్ అధికారులు కాలక్షేపం చేయడం సబబు కాదన్నారు. ఈ మార్గం ద్వారా విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజలు కేవలం ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరుకు ప్రత్యామ్నాయ మార్గం చూపించి శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. లేని పక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడతామని హెచ్చరించారు. అనంతరం వార్డుల్లో పార్టీ శ్రేయోభిలాషులను సభ్యులుగా నమోదు ప్రక్రియను చేశారు.యువజన నాయకులు అహ్మద్, అంజి, త్రివిక్రమ్ పాల్గొన్నారు.



## పాడి ఆవులకు గాలికుంటు వ్యాధి టీకాలు




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీలో 32వ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని కార్యక్రమంలో భాగంగా పశువులకు టీకా కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పశువులు కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి హేమ కుమార్, రమేష్, పశు వైద్య గోవిందయ్య పాల్గొన్నారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్టి పూజ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో షష్టి పూజ అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని

## మంత్రిని అడ్డుకున్న అంగన్వాడి కార్యకర్తలు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండల కార్యాలయ సముదాయం ప్రాంగణంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగనవాడి కార్యకర్తలు హెల్పర్లు 22వ రోజున కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా ఈరోజు అంగన్వాడి, కార్యకర్తలు హెల్పర్లు వైయస్సార్ పింఛన్ కార్యక్రమాన్ని ముగించుకొని తిరిగి వస్తుండగా అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు యూనియన్ నాయకులు మంత్రిని అడ్డుకున్నారు. వినతి పత్రం అందజేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రాడ్యుటీ ఇవ్వాలి, ఎఫ్ ఆర్ ఎస్ యాప్‌ను రద్దు చేయాలి, ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి అంటూ వినూత్నంగా నిరసన వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అనుసరించి వేతనాలను పెంచాలని మా సమ్మె కొనసాగుతున్న పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, పని భారాన్ని ప్రభుత్వం పెంచిన మా కష్టాన్ని, మా సేవలను గుర్తించి ఉద్యోగ భద్రతతో పాటు కనీసం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం, వెదురు కుప్పం, కార్వేటినగరం, అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు, సిఐటియు నాయకులు ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ ప్రారంభం

**- రెండో దశలో 6 నెలల పాటు నిరంతర ప్రాతిపదికన ఆరోగ్య శిబిరాల నిర్వహణ - ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్న జగనన్న ప్రభుత్వం: జాయింట్ కలెక్టర్ బన్సల్**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని విధంగా ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండో దశను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. మంగళవారం ఉదయం జెసి గారు పనపాకం గ్రామం, చంద్రగిరి మండలం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర పరిశీలకులు రమాదేవి, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త రాజశేఖర్ రెడ్డి, జే ఎ యస్ నోడల్ అధికారిని తేజస్విని, జిల్లా టీబీ, లెప్రసి నియంత్రణ అధికారిని అరుణ సులోచన దేవి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, ఎంపీపీ హేమెంద్ర కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ మణియాదవ్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ గతంలో సుమారు 45 రోజులు జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి దశ ఎంతో సమర్ధవంతంగా అమలు చేశామని, ప్రజల ఇంటికే వెళ్లి వారికి పరీక్షలు నిర్వహించి వారికీ చికిత్స, మందులు అందించడం, రెఫరల్ హాస్పిటల్ కు పంపి చికిత్స అందించి వారికి రోగ నిర్ధారణ పరీక్షల ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి వాటికి చికిత్స ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, రెండవ దశలో అసంక్రమిత వ్యాధులు అయిన బిపి, సుగర్ వ్యాధి తదితర దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపు పరీక్షలు నిర్వహించి, మెడికల్ క్యాంపులు నిర్వహించి రెఫరల్ అవసరమైతే ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రుల్లో చేయించి మందులు అందించి ఫాలో అప్ అండిౕంచడం జరుగుతుందని, ఈ కార్యక్రమం 6 నెలల పాటు షెడ్యూల్ మేరకు నిర్వహించ బడుతుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర పరిశీలకులు రమాదేవి మాట్లాడుతూమాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నేటి జనవరి 2వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ ప్రారంభించడం జరిగిందని, ప్రజలు ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని, రెండో దశకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఆరు నెలల పాటు నిరంతర ప్రాతిపదికన నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష – 2 కార్యక్రమం మరింత విజయవంతం చేయాలని, ఆరోగ్య శిబిరాల్లో స్పెషలిస్ట్ వైద్య సేవలు అందించేందుకు జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్‌లు, జనరల్ సర్జన్లు,ఆర్థోపెడిషియన్లు, చిన్నపిల్లల డాక్టర్లు మరియు ఇతర నిపుణులు, ఇతర స్పెషలిస్టు వైద్యులు, ఎంబీబీఎస్ వైద్యులు సేవలు అందిస్తారని తెలిపారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ అన్ని ఇళ్లను సందర్శించడమే కాకుండా దీర్ఘకాలిక రోగులు, గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులు, చిన్నారుల సంరక్షణ, యుక్తవయస్కుల ఆరోగ్యం మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వ్యక్తుల ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష –2 కార్యక్రమం కొనసాగనుందని వివరించారు. వాలంటీర్లు ప్రతి ఇంటికి రెండుసార్లు వెళ్లి ఆరోగ్య శిబిరాల వివరాలను ప్రజలకు వివరించనున్నారని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్య శిబిరంలో కనీసం ముగ్గురు వైద్యులు ఉంటారని వారిలో ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు మరియు ఫ్యామిలీ కాన్సెప్ట్ డాక్టర్, వారితో పాటు ఒక పారామెడికల్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ ఉంటారని పేర్కొన్నారు. వాలంటీర్ల ద్వారా శిబిరాల వివరాలు ప్రజలకు తెలపడం, అవసరమైన సలహాలు, సూచనలు అందించడం, కేసుల అంశంలో ఫాలో-అప్ చేయడం జరుగుతుందని తెలిపారు. రోగులకు వారి గ్రామంలోనే వారి అవసరాలకు అనుగుణంగా మందులను అందుబాటులో ఉంచేందుకు ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్‌తో పాటు సీహెచ్‌ఓ/ఏఎన్ఎంలకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అనంతరం వారు హెల్ప్ డెస్క్, కేస్ షీట్, మందులు, రక్త పరీక్షల, కంటి వెలుగు పరీక్షలు, ఆర్థో తదితర ఏర్పాట్లను పరిశీలించారు.

## ప్రతి కుటుంబానికి వైద్య సేవలు అందించడమే జగన్ లక్ష్యం-జడ్పిటిసి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రతి కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు అందించడమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని వెదురుకుప్పం జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని నల్లవెంగనపల్లి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష –2 కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పేదలందరికీ వైద్య సేవలు అందించి ఆరోగ్యవంతులుగా చూడాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని ఆయన అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్, స్థానిక సర్పంచ్, వైద్యాధికారులు, సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూరల్ మండలంలో మాజీ మంత్రి పర్యటన



**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని మొరం పంచాయతీ పరిధిలో గల మొరం, నడిమిదొడ్డిపల్లి,పెంట గ్రామంనక్కపల్లి ఇమాసిస్ ఇండ్లు,కేటిల్ ఫామ్, కమలాపురం,రామాపురం, రంగినాయనిపల్లి, కన్నమాకులపల్లి, కురప్పల్లి,వేంకటేశ్వర పురంకాలనీ, తొప్పనపల్లి,సుబ్బానాయుడు ఇండ్లు,బండఇండ్లు ,గజ్జెలవారిపల్లి లలో ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటి – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి ఎన్ అమర్నాథ్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మొరం మరియు నక్కపల్లి గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ మెనీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేయడంతో పాటు గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ఆయన ఆరా తీస్తూ తన పర్యటన సాగించారు. ఇక కేటిల్ ఫామ్ నందు పలువురు వైకాపా యువత తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను వేసి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమాలలో పార్టీ మండల అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు రామచంద్ర నాయుడు, వెంకట్ ముని రెడ్డి, జగదీష్ నాయుడు, రఘునాథరెడ్డి, విశ్వనాథరెడ్డి, రామ్మూర్తి నాయుడు, ఆనంద నాయుడు, గిరి,కవీంద్రనాయుడు, అనిల్, నాగరాజు, సురేష్ మరియు జనసేన నాయకులు దిలీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద రాహుకాలం పూజలు దీపారాధన కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్ధం రూ 20వేలు ఆస్తి నష్టం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** గడ్డివామి దగ్ధమై వు 20వేల వరకు ఆస్తి నష్టం సంభవించిన సంఘటన చౌడేపల్లిలో చోటుచేసుకుంది. పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు కథనం మేరకు చౌడేపల్లి మండలం ఏ కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లి వెంకటరమణకు గ్రామంలో గడ్డివామి ఉంది, మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు ధూమపానం సేవించి బీడీ ముక్కలు గడ్డివామీపై పడేశారు, దీంతో మంటలు చెలరేగాయి గుర్తించిన చుట్టుపక్కల వారు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. పుంగనూరు నుంచి అగ్నిమాపక సిబ్బంది సుబ్రహ్మణ్యం సుమన్ ఇమ్మానుయేల్ కేశవ లు తరలివచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశారు. ఈ మంటల్లో దాదాపు రూ 20వేల వరకు ఆస్తి నష్టం సంభవించిందని సుబ్బరాజు తెలిపారు.

## కాలువలో పడి వ్యక్తి మృతి



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి మండలం తొండవాడ జాతీయ రహదారి సర్వీసు రోడ్డు పక్కన ఉన్న కాలువలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం జరిగింది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు తిరుపతి రూరల్ మండలం సి మల్లవరం కు చెందిన నాగరాజు ఎల్ఐసి ఏజెంట్ గా పని చేస్తున్నాడు. తన సొంత పనుల నిమిత్తం చంద్రగిరికి వచ్చి జాతీయ రహదారిలో ఇంటికి వెళుతుండగా ఏం జరిగిందో తెలియదు కానీ ద్విచక్ర వాహనం హైవే రోడ్డు పక్కన ఉన్న సర్వీస్ రోడ్డు కాలవలో పడి ఉంది. పక్కనే నాగరాజు శవమై కాలవలో పడి ఉన్నాడు. వాహనం అతివేగంగా వెళ్లి కాలువలో పడ్డాడా, లేక గుర్తుతెలియని వాహనం ఏదైనా ఢీకొని కాలవలో పడ్డాడా అనే విషయాలు తెలియాల్సి ఉంది.

## టిప్పర్ అతివేగం అతని పాలిట శాపం...పాదచారుని ఢీకొన్న టిప్పర్

**- అక్కడికక్కడే మృతి - రెండు భాగాలుగా విడిపోయిన శరీరం**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** అతివేగానికి ఓ నిండు ప్రాణం బలైయింది. ఇసుక, గ్రావెల్ టిప్పర్లు అతివేగమే ప్రధానంగా సంపాదన ధ్యేయంగా పరుగులు పెడుతుండడంతో పలువురు పాదచారులు, ద్విచక్ర వాహనదారులు మృత్యువాత పడుతున్నారు. చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలో పంజాబీ డాబా వద్ద ఇదే జరిగింది. దోర్నకంబాల పంచాయితీ తాటి కోన సమీపంలోనే అటవీ ప్రాంతం నుంచి గ్రాలెల్ ను అక్రమంగా తరలిస్తున్న ఓ టిప్పర్ చంద్రగిరి జాతీయ రహదారిపై వేగంగా వెళుతూ, ఓపాదచారుని డీకొంది. చంద్రగిరి మండలం కొత్తశానంబట్ల గ్రామానికి చెందిన జగన్నాథ రెడ్డి (50) చంద్రగిరి మండలం పంజాబీ డాబా వద్ద రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొంది. టిప్పర్ చక్రం జగన్నాథరెడ్డిని వందమీటర్లు లాక్కొని వెళ్ళింది. దీంతో జగన్నాదరెడ్డి అక్కడిక్కడే మృతి చెందింది. మృతుడి శరీరం రెండు బాగలైయ్యింది. చంద్రగిరి పోలీసులు శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించారు. చంద్రగిరి సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని బంధువులు, కొత్తశానంబట్ల గ్రామస్తులు చంద్రగిరి జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారాకో చేశారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి, టిడిపి చంద్రగిరి అభ్యర్థి పులివర్తి నాని వేరువేరుగా సంఘటన స్థలానికి వచ్చి మృతుని బంధువులను ఓదార్చారు. కచ్చితంగా టిప్పర్ యజమాని పై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

## ఎస్టీయూ డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరణ

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ముద్రించిన 2024 నూతన డైరీ,క్యాలెండర్లను మండల విద్యాశాఖ అధికారి గున్నయ్య స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు అందరూ సమిష్టిగా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యువశ్రీ మురళి,జిల్లా కార్యదర్శి చిన్నయ్య, జిల్లాకార్యనిర్వాహక కార్యదర్శి చెంగయ్య,మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్, రంగన్నాద్, గురవయ్య, దేవేంద్ర, జగన్నాధం, స్వామిదాస్, రుద్రయ్య, గోకులకృష్ణ, శివ, సూరిబాబు, మోహనరావు, శ్రీనివాసరావు,అప్పారావు, సుగుణ, సురేఖ, వసంత, మునెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక

**- సీఎం జగన్ హయాంలో.. పేదలకు సంపూర్తిగా సంక్షేమ పథకాలు - తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మాట ఇస్తే మాటపై నిలబడే వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం రామచంద్రపురం మండలంలో వైయస్సార్ పెన్షన్ కానుకలో పాల్గొని పెంచిన పెన్షన్లు లబ్ధిదారులకు అందజేశారు. రామచంద్రాపురం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొని కొత్త పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టే ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని అలుపెరుగని



జననాయకుడే మన ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యమని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలను సొంత మనుషుల్లా చూసే ఏకైక నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని తెలియజేశారు ప్రతి ఒక్క అవ్వ తాతకి 3000 పెన్షన్ ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కే సాధ్యమైందని కొనియాడారు . రామచంద్రపురం మండలంలోని కొత్త పెన్షన్లు 87 లబ్ధిదారులతో సహా మండలంలో 5802 అర్హులకు 3000 పెన్షన్ జనవరి నుండి అందడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో చిన్న వెంకటేశ్వర్లు, వైకాపా మండల అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి ఢిల్లీలోని భాను కుమార్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు,సర్పంచులు గణపతి రెడ్డి, మురగయ్య, గోవర్ధన్ యాదవ్, భారతి, ఎంపీటీసీలు కృష్ణవేణి, మునీంద్ర బాబు, భాస్కర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, బాబు యాదవ్ , భాస్కర్ రెడ్డి, నాయకులు రమేష్ రెడ్డి, వేణునాగిరెడ్డి, శశి కుమార్, భాస్కర్ రాయల్ పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సిబ్బంది, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక

**- సీఎం జగన్ హయాంలో.. పేదలకు సంపూర్తిగా సంక్షేమ పథకాలు**

**- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మాట ఇస్తే మాటపై నిలబడే వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం రామచంద్రపురం మండలంలో వైయస్సార్



పెన్షన్ కానుకలో పాల్గొని పెంచిన పెన్షన్లు లబ్ధిదారులకు అందజేశారు. రామచంద్రాపురం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొని కొత్త పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టే ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని అలుపెరుగని జననాయకుడే మన ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యమని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలను సొంత మనుషుల్లా చూసే ఏకైక నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని తెలియజేశారు ప్రతి ఒక్క అవ్వ తాతకి 3000 పెన్షన్ ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కే సాధ్యమైందని కొనియాడారు . రామచంద్రపురం మండలంలోని కొత్త పెన్షన్లు 87 లబ్ధిదారులతో సహా మండలంలో 5802 అర్హులకు 3000 పెన్షన్ జనవరి నుండి అందడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో చిన్న వెంకటేశ్వర్లు, వైకాపా మండల అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి ఢిల్లీలోని భాను కుమార్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు,సర్పంచులు గణపతి రెడ్డి, మురగయ్య, గోవర్ధన్ యాదవ్, భారతి, ఎంపీటీసీలు కృష్ణవేణి, మునీంద్ర బాబు, భాస్కర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, బాబు యాదవ్ , భాస్కర్ రెడ్డి, నాయకులు రమేష్ రెడ్డి, వేణునాగిరెడ్డి, శశి కుమార్, భాస్కర్ రాయల్ పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సిబ్బంది, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**- జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,ఎంపీ రెడ్డెప్ప**

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,ఎంపీ రెడ్డెప్ప పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని నాగిరెడ్డి పల్లి గ్రామం లో జగనన్న ఆరోగ్య సురక్ష-2 క్యాంపును సందర్శించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు, ఉచిత మందుల సరఫరా, స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య సేవలు, కంటి వైద్య సేవలు తప్పక నిర్వహించి ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించి, అత్యవసర కేసులను కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయాలని ఈ జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని ప్రతి అధికారి బాధ్యతతో నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ క్యాంపులో రాష్ట్ర వైఎస్ఆర్సీపీ కార్యదర్శి క్రిష్ణమూర్తి, ఎంపీపీ రెడ్డెప్ప యువ నాయకులు శైలేష్ చక్రవర్తితో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలుకు ఘన సన్మానం



**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:** మండలంలోని 5జి కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాగ్దేవికి మంగళవారం భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలవతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వాగ్దేవి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిరంతరం నాణ్యత మైన విద్యనందించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు అలాగే మార్చి నెలలో జరిగే పదవతరగతిపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ నేతలు విశ్వనాథం,జె సుబ్రహ్మణ్యం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ప్రజా పంపిణీ కేంద్రాలను, గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన జెసి బన్సల్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలంలో జెసి శుభం బన్సల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మంగళవారం ఉదయం జెసి నిత్యావసర ప్రజా పంపిణీ కేంద్రాలను, గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేసారు. ముందుగా చంద్రగిరి మండలం దోర్ణకంబాలలో ఎండియు వాహనం ద్వారా రేషన్ పంపిణీని స్వయంగా పరిశీలించి, బయోమెట్రిక్ ద్వారా బియ్యం, రాగులు, చక్కెర, కందిపప్పు తదితరాలు సక్రమంగా పంపిణీ జరుగుతోందా అని ఆరా తీశారు. అనంతరం చంద్రగిరి లోని పౌరసరఫరాల సంస్థ గోడౌన్ ను తనిఖీ చేశారు. పీడీస్ స్టాక్, పంపిణీ వివరాలను డిఎం పౌర సరఫరాలు సుమతిని అడిగి తెలుసుకున్నారు. అలాగే తొండవాడ లోని రేషన్ దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలతో పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. జెసి వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్, చంద్రగిరి తహశిల్దార్ శిరీష, డిటి జయచంద్ర తదితరులు ఉన్నారు.

## మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చప్పిడి పల్లి గ్రామ పంచాయతీ నందు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది. హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి అవగాహన కల్పిస్తూ ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి మాతృ వందన యోజన ప్రధానమంత్రి సురక్షిత మాతృ అభియాన్ టిబి ముక్తభారత్ అనేమియా ముక్తభారత్ జనని సురక్ష యోజన మొదలగునవి వివరించారు. మరియు సీజనల్ వ్యాధులు అంటువ్యాధులు నివారణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో తిరుపతి జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు స్వామి అమ్మవార్లు దర్శనార్థం విచ్చేశారు. వారికి దక్షిణం గాలిగోపురం వద్ద శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లు ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానిత సభ్యుడు చింతామణి పాండు, ఏఈఓ కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ దేవస్థానం సిబ్బంది వేద పండితులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బొజ్జల - బొజ్జల రిషితా రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం శ్రీకాళహస్తి పట్టణం 22వ వార్డు ఎన్టీఆర్ నగర్ యూనిట్ ఇంచార్జి నెమల్లూరు బుజ్జి, వార్డు నాయకులు పూల శేఖర్, చెంబేడు బాలయ్య, శివకుమార్, ప్రభ, సులేమాన్, రమేష్, మహమ్మద్ బేగ్, మనేయ్య, సుధాకర్, అనూష ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి శ్రీకాళహస్తి 22వ వార్డు ప్రజలు నుంచి మంచి స్పందన లభించింది. శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం మండలాలలో కోలాహలంగా వికసిత్ సంకల్ప యాత్ర

**- నరేంద్రమోదీ సంక్షేమ పథకాలు లబ్ధిదారులుతో బిజెపి నేత కోలా ఆనంద్ ముఖాముఖి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సూచనలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం విప్పమానిపట్టేడ, తండ్లం, ఏర్పేడు మండలం ఎం.డి. పుత్తూరు, మునగలపాలెం, శ్రీకాళహస్తి రూరల్ మండలం జగ్గరాజుపల్లి, వాంపల్లి పంచాయతీలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గం కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ నరేంద్రమోదీ సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందుబాటులో ఉండాలని పంచాయతీ, మండల అధికారులకు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా సెక్రెటరీ మరియు అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కో ఆర్డినేటర్ సెంజిగరం వెంకటరమణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, ఈగల బాలాజీ, మండల ఇన్చార్ కుప్ప ప్రసాద్, పేరుబోయిన ధర్మయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి అబ్బూరి గౌతమ్, మోదుగుల నాగరాజు, పోలి సత్యనారాయణ, గుజూరు దామోదరం, అబ్బూరి శ్రావణ్, బొక్కసం యుగంధర్, ఓబీసీమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మెండు బాల గురవయ్య, గ్రామ సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ మండల, సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ట కాపాడండి

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ నేత బొజ్జల సుధీర్ రాజకీయాలు కోసం శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంను వేదికగా చేసుకుని అసత్య ఆరోపణలతో దక్షిణ కైలాస క్షేత్రం ప్రతిష్ట దెబ్బతినే విధంగా వ్యవహరించద్దని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులులు కోరారు. ఆలయంలో పురాతన రాతి మండపాలు ఏవి తొలగించలేదని,1956 సంవత్సరంలో పోటుకు అనుబంధంగా ఏర్పాటు చేసుకున్న స్టోర్ రూమ్ సిమెంట్ కట్టడం శిథిలావస్థకు చేరుకోవడంతో దాన్ని తొలగించి అక్కడ ఆశీర్వాదం మండపంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. టిడిపి నియోజకవర్గం ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి వాస్తవాలకు విరుద్ధంగా పురాతన కట్టడాలు కూల్చివేసినట్టు మాట్లాడడం తగదు అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆలయంలోపలికి ఫోన్లు తీసుకెళ్లి సెల్ఫీలు చిత్రీకరించుకోవడం తగదని దీనిపై సంబంధిత అధికారులపై డిపార్ట్మెంట్ చర్యలు తీసుకుంటామని, అధికారులు వివరణ తర్వాత నిబంధనలు విరుద్ధంగా వ్యవహరించిన సుధీర్ రెడ్డి పై తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. రెండేళ్ల క్రితమే పోటు వద్ద ఉన్న స్టోర్ రూమ్ స్థానంలో ఆశీర్వాద మండపం చేయాలని ధర్మకర్తల మండలి తీర్మానించిందని తెలిపారు. తమ ధర్మకర్తల మండలి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి క్షేత్ర ప్రతిష్ట పెంచే విధంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని అసంబద్ధమైన ఆరోపణలతో ఆలయ ప్రతిష్ట రాజకీయాలు కోసం దెబ్బతీయొద్దని కోరారు. స్టోర్ రూమ్ సిమెంట్ కట్టడం తొలగింపులో విగ్రహాలు ఏమీ లేవని, ఆగమ విరుద్ధమైన పనులు ఏమీ చేయలేదని దీనిపై ప్రమాణం చేయడానికి బొజ్జల సుధీర్ రెడ్డి రావాలని దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక



శ్రీనివాసులు సవాల్ చేశారు బొజ్జల సుధీర్ రెడ్డి స్వగ్రామంలోని నీలకంటేశ్వర స్వామి ఆలయానికి మహా కుంభాభిషేకం తమ హయాంలోనే చేస్తున్నామని గుర్తు చేశారు. గత 40 ఏళ్లు గా నిరాధారణకు గురైన అనుబంధ ఆలయాలకు పూర్వ వైభవం కల్పిస్తున్నామని తెలిపారు. స్వామి వారి డిపాజిట్లు 236 కోట్లు ఉందని, వాస్తవాలు తెలుసుకొని సుధీర్ రెడ్డి మాట్లాడాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ అమలు అత్యంత ఆవశ్యమని, దీనిపై మరో వారం రోజుల్లో ఉన్నత స్థాయి సమావేశం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నిర్వహించనున్నట్లు తెలిపారు. రద్దీ సమయంలో భక్తులు ఇబ్బంది పడకుండా శివయ్య గోపురం వద్ద 45 లక్షలతో వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ లో భాగంగా రాహు కేతు పూజ మండపాలని ఆలయ ప్రాకారంలోకి తీసుకువచ్చి టైం స్లాట్ విధానం కూడా అమల్లోకి తీసుకురావడానికి కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు.ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్ వేద పండితులు అర్ధగిరి మాట్లాడుతూ ఆలయం లోపల ఆగమ శాస్త్రాలకు విరుద్ధంగా ఎలాంటి పనులు చేపట్టలేదని పేర్కొన్నారు. అనుభవం లేని కాంట్రాక్టర్లు దేవస్థానంలో పనులు చేయడం లేదని, ఊరందూరు నీలకంటేశ్వర స్వామి ఆలయాన్ని పూర్తి అనుభవం ఉన్న కాంట్రాక్టర్ పనులు చేస్తున్నారని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాజకీయాలకతీతంగా ఆలయ ప్రతిష్ట పెంచే విధంగా వ్యవహరించాలని, మన ఆలయం మన క్షేత్రం ప్రతిష్ట కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సుధీర్ రెడ్డి తెలుసుకోవాలని హితవు చెప్పారు. అదేవిధంగా మీ తండ్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నారు ఏ ఒక్క రోజైనా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్ని దేవాలయాలు కట్టించారు అని చెప్పండి. మా శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరంలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 116 శ్రీరామ మందిరం లూ రాష్ట్ర ప్రభుత్వం చే నిధులు మంజూరు చేశారు అది కూడా నిర్మాణాలు కూడా పూర్తి అయ్యింది తెలియజేసినారు. మీరు గాని మీ యొక్క నాయకులు ఏ రోజైనా విరాళాలని సమకూర్చి అభివృద్ధికి కృషి చేసారా. ఈ విలేకరుల సమావేశంలో ధర్మకర్త మండలి సభ్యురాలు సుమతి, ఆలయ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఈఈ నూకరత్నం, డిప్యూటీ ఈఓ వెంకటసుబ్బయ్య, ధనపాల్, ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, వేద పండితుల అర్ధగిరి, మారుతి శర్మ, ప్రభాకర్ శర్మ, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ శివ కిషోర్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, మీడియా పార్టీ ఇంచార్జ్, రాజశేఖర్, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ఆదుకోండి- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో మంగళవారం జిల్లా రైతు సంఘం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మిచౌంగ్ తుపాను ధాటికి భారీగా పంటలు, పంట భూములు, రహదారులు, ధ్వంసం అయ్యాయని చెప్పారు. తుపాను ధాటికి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.30 వేలు రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు జరిగిన నష్టపరిహారాన్ని అంచనాలు వేయడంలో తీవ్ర అలసత్వం ప్రదర్శించిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు భరోసా కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయనీ, రైతుల పంట కొనుగోలుకు నోచుకోక దళారీలు బారినపడి గిట్టుబాటు ధర కోల్పోతున్నారని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తే, ఐదు సంవత్సరాలుగా రైతులకు చెరుకు బకాయిల చెల్లించకపోతే ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి జనార్ధన్, హేమలత, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగయ్య, అల్లెయ్య, బాలగురవయ్య, ముని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 22వ రోజుకు అంగన్వాడీలు సమ్మె, రైతు సంఘం, వీఓఏలు మద్దతు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** న్యాయపరమైన డిమాండ్లు సాధన కోసం శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్టీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీలు సమ్మెకు ఏపీ రైతు సంఘం, సంఘమిత్రలు సంఘం నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ



అంగన్వాడీల పట్ల జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధాకరమన్నారు. అంగన్వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరలేదనీ, న్యాయపరమైన డిమాండ్లను జగన్ సర్కార్ పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అంగన్వాడీల నిరవధిక సమ్మె నానాటికి ఉధృత రూపం దాలుస్తున్న తరుణంలో దిగి రావలసిన జగన్ సర్కార్ అంగన్వాడీల పై చర్యలకు ఉపక్రమించడం హేయమైన చర్యని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. సంఘమిత్రల సంఘం నాయకులు గెడి వేణు, రామయ్య, చిట్టిబాబు, వెంకటయ్య, సీఐటీయూ నాయకులు అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్, పెనగడం గురవయ్య, గంధం మణి, రేవతి, పుష్ప, సౌజన్య, రాజా, ఐఎఫ్టీయూ నాయకులు సక్కుభాయమ్మ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం

## డీకేటి భూములకు శాశ్వత పట్టా

.. ఆర్డిఓ చిన్నయ్య




**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ :** డీకేటి భూములకు శాశ్వత పట్టా అందిస్తామని అని ఆర్డిఓ చిన్నయ్య అన్నారు మంగళవారం రాత్రి ఎస్ఆర్ పురం మండలం మెదవాడకొత్తపల్లి గ్రామాల్లో ఆర్డీవో చిన్నయ్య పర్యటించారు డీకేటి భూముల కలిగిన పట్టాదారులకు శాశ్వత పట్టా చేసుకోవడానికి ఈ కేవైసీ చేస్తున్న వాలంటీర్లను తనిఖీ చేశారు డి కే టి  భూములు కలిగిన వారు  సెటిల్మెంట్ పట్టా పొందడానికి అర్హత కలిగిన రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలని ఆర్డిఓ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం తాసిల్దార్ బెన్ను రాజు డిప్యూటీ తాసిల్దార్ లోకనాథ్ పిల్లై ఆర్ ఐ ప్రభాకర్ విఆర్ఓ  చంద్రబాబు, రవి, అజిత్  భరణి ప్రసాద్, శేఖర్ కనకరాజు మురుగేష్ వాలంటరీలో సుబ్రహ్మణ్యం రేఖ దీనావతి శిల్ప రెవిన్ సిబ్బంది సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పాలన మారాలంటే.. పవన్ రావాలి

**- 37వ డివిజన్ జనసేన నేతలతో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ - నడివీధి గంగమ్మకు మొక్కులు చెల్లించిన జనసేన జిల్లా అధ్యక్షులు**





**తిరుపతి, మేజర్ న్యూస్ :** పాలన మారాలంటే పవన్ కళ్యాణ్ అధికారంలోకి రావాలన్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. మంగళవారం ఆయన స్థానిక 37వ వార్డులోని గిరిపురంలో ఉన్న నడివీధి గంగమ్మ, వినాయకస్వామి ఆలయాలను సందర్శించి... స్వామి, అమ్మవార్లను వేరువేరుగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న జనసేన నేతలు, స్థానికులతో ముచ్చటించారు. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని, తిరుపతిలో జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి గెలిచి తీరుతారని స్థానికులు ఆయనకు తెలిపారు. 37వ వార్డు ఇన్ చార్జ్ పురుషోత్తం తన ఇంటిని పార్టీ కార్యాలయం గా మారుస్తానని తెలిపారు. త్వరలోనే అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, జిల్లా  కార్యదర్శి ,బాటసారి, తిరుపతి నగర ఉపాధ్యక్షులు పార్ధు, సీనియర్ యువ నాయకులు చందు, కార్యదర్శులు కిరణ్ కుమార్, రవి, బాలాజీ, హేమంత్,పురుషోత్తం రాయల్, మనోజ్ కుమార్, గౌస్ బాషా, అర్బన్ అధ్యక్షులు సాయి, జనసైనికులు మోహిత్,బాలాజీ, నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.